R.No.M.3152 Estd. 1930.

# జమీన్‌రైతు

THE ZAMIN RYOT

A TELUGU NATIONAL KISAN WEEKLY, NELLORE. (S. I.)

16 సంపుటం | సోమవారం 1-1-45 నెల్లూరు. | వెల
1 సంచిక | | 0—1—0.

# ఆంధ్ర విద్యార్థి కాంగ్రెస్

శ్రీ చివుకుల వెంకిటేశ్వర్లు

1942 ఆగస్టు తీర్మాన సంఘటనల ననంతరము దేశ విద్యార్థులు రెండు సంఘాలుగా విడిపడినారు. ఆగస్టు తీర్మానాన్ని బల పరుస్తు కాంగ్రెసు మహాత్మ గాంధి నాయకత్వముమీద సంపూర్ణ విశ్వాసాన్ని ప్రకటిస్తు సత్వర స్వాతంత్ర్యమునకు పాటుపడవలె ననెడి విద్యార్థులు ఒక సంఘముగాను, ఆగస్టు తీర్మానాన్ని వ్యతిరేకించి, స్టాలిన్ నాయకత్వము ననుసరిస్తు, కాంగ్రెసు గాంధీజీ ప్రజలకు సరియైనమార్గము చూపలేకపోయినారని, గాంధీజీ నాయకత్వము ఏ విధంగాను స్వాతంత్ర్యమునకు చేర్చలేదని గాంధీజీని కాంగ్రెసు పరోక్షంగా నిందిస్తూ, కాంగ్రెసు తీర్మానములకు వ్యతిరేకమైన ప్రజాయుద్ధ నినాదంతో రష్యారక్షణమే ప్రాధాన్యముగా తీసుకొని, భారతదేశ స్వాతంత్ర్యాన్ని విస్మరిస్తు, స్వాతంత్ర్య సంరంభములో పాల్గొన్న భారతీయులను ప్రభుత్వమునకు పట్టించుటకుగూడ వెనుదీయని కమ్యూనిస్టుపార్టీ గులాములుగా నొక సంఘముగా నేర్పడ్డారు.

ఒక సంఘము విప్లవపంథాను రెండవసంఘము విప్లవ వ్యతిరేకపంథాను అవలంబించినవి. విప్లవ పంథాను అనుసరించిన విద్యార్థులు వివిధరాష్ట్రాలలో వివిధనామములతో సంఘముల నేర్పరచుకొనిరి. 1944 ఏప్రిల్ వరకు వ్యవహరించిరి. కాని 1944 ఏప్రిల్ 29 తేది వివిధరాష్ట్రాలనుంచి విద్యార్థులు నాగపూర్‌లో సమావేశమై అఖిలభారత విద్యార్థి కాంగ్రెసు తాత్కాలికవర్కింగుకమిటీ నెన్నుకొనిరి. కాంగ్రెసు తీర్మానములను, కాంగ్రెసు రాజకీయ దృక్పథాన్ని విద్యార్థి కాంగ్రెసు అవలంభించవలె ననియు, మహాత్మాగాంధీ నాయకత్వమును, కాంగ్రెసు నిర్మాణ కార్యక్రమమును (14 అంశములను) అంగీకరించాలనియు తీర్మానించిరి.

అందుమీదట యీపై ఆదర్శములనే దృష్టియం దుంచుకొని ఆంధ్రరాష్ట్రములో వివిధజిల్లాలలో విద్యార్థి కాంగ్రెసుల నిర్మించిరి. ఈ విధంగా ఆంధ్ర రాష్ట్ర మంతటిలో 57 కేంద్రములలో సంఘముల ఏర్పాటుజరిగెను. ఇప్పటికి విద్యార్థి కాంగ్రెసు నిర్మాణము పూర్తిఅయినది. ఇంక నిర్మాణ కార్యక్రమము నమలులో పెట్టవలసియున్నది.

## నిర్మాణకార్యక్రమము

కార్యనిర్వాహకవర్గ సభ్యులు తప్పక ఖద్దరుధరించవలెను. సాధారణ సభ్యులలోగూడ ఖద్దరు ప్రచారము నడుపవలెను. ప్రతివిద్యార్థి తప్పక హిందీ నేర్చుకొనవలెను. వార్ధాలో జనవరి 8 నుండి నెలరోజులు Social welfare విషయములో ట్రెయినింగు యిచ్చెదరు. ఇంతియుకాక వేసవిలో ఆంధ్రలోనే ఒక training camp పెట్టదలచారు. రెండునెలలు ట్రెయినింగు యిచ్చెదరు. ఆ క్యాంపులో హిందీవచ్చిన వారిని మాత్రమే చేర్చుకొన ప్రయత్నించవలెను.

విద్యార్థులు సాధ్యమైనంతవరకు దేశవస్త్రములనే, చేతితో హిందూదేశములో తయారైన వస్త్రములు, పెన్సిళ్ళు, మిగత వస్తువులనే కొనవలెను. విద్యార్థులు రాత్రి పాఠశాలలను పెట్టి యువకులను విజ్ఞానవంతులుగా చేయాలి.

విద్యార్థులు యీపై విషయములనే చేయుటకాక, ఇద్దరు ముగ్గురుకలిసి ప్రచారకముగా బయలుదేరి పల్లెగ్రామములలో బహిరంగ సభలద్వారా హరిజనోద్ధరణ, హిందూ ముస్లిము సఖ్యత, మహిళాభ్యున్నతి వార్తా విద్యావిధానము మొదలగు విషయములను గూర్చి ప్రచారముచేయాలి. ఈ కార్యక్రమము శని యాదివారములలో జరుపవలెను.

ఇట్లు మహాత్మాగాంధి నిర్మాణ కార్యక్రమమును ప్రతి యూరిలో మారుమ్రోగునట్లుచేసిననాడే విద్యార్థులకు మహాత్మాగాంధి నాయకత్వమువల్ల విశ్వాస మున్నట్లు రుజువౌతుంది. అప్పుడే ప్రజలయొక్క సానుభూతిని సంపాదించగలుగుతాము. వారి సానుభూతిని పొందిననాడే మనము నిజమైన జాతీయవాదులుగా రుజువుచేసికోగలము.

## మహాత్ముని అభిలాష

'జమీన్‌రైతు' నెల్లూరు,

సంపాదక మహాశయా,

గాంధిజీ సంపూర్ణముగా విశ్రాంతి గైకొనుచున్నందున, మీకు వ్యాసముగా వ్రాయలేదు.

మీ పత్రిక రైతు సమస్యలను తీసుకొని, విశ్వాసంతో రైతుల సేవించుచో, మీరు పరుగుతు చెప్పుకోదగిన విజయము నందెదరని నా నమ్మకము. ఆ విజయమే మీకు పారితోషికము.

మరియు ప్రజలందరి శక్తిపై స్వరాజ్యం సాధించవలెను (సాధించుటకు అహింసాత్మక మార్గమే వుండాలి) రైతులు తమ నిజశక్తితో ముందుకువచ్చి, తమ ప్రాబల్యమును స్థిరీకరించుకోవాలి.

స్వార్థరహితమగు భూదేవి సేవ, రైతుసేవ మీ నినాదముగావుండాలి.

—ఖుర్షీద్ బెన్.

స్టేట్ కౌన్సిల్ ఎన్నికలలో
కాంగ్రెస్ అభ్యర్థి
శ్రీ
మొసలికంటి తిరుమలరావుగారికే
మీవోటు నివ్వండి.

## అపరాధి! దేశభక్తే నేరమైతే!

జయప్రకాశ్ నారాయణ.



దేశ గర్వము దీప్తిచెందగ
దేశ చరితము తేజరిల్లగ
దేశ మరసిన ధీరపురుషుల
తెలిపి పాడర తమ్ముడా!

## కాంగ్రెస్ శక్తి



యస్. కె. పాటిల్
(బొంబై కాంగ్రెస్ నాయకులు.)

"జమీన్‌రైతు" ఆంధ్ర జాతీయ వారపత్రిక ప్రత్యేకకాంగ్రెసుసంచికను వెల్వరిస్తున్నది. ఈ ప్రయత్నం అన్నివిధముల జయప్రదమగుగాక! రక్షిత భారతంలో కాంగ్రెస్ కార్యక్రమాన్ని ఉత్సాహంతో కొనసాగించుటలో ఇది తోడ్పడునని నా విశ్వాసం.

కాంగ్రెస్ నేడు క్లిష్టదశలో వున్నది. అది ఇంకా అరణ్యవాసంలోనే వున్నది. ముఖ్యులైన దాని నాయకులు కారాగారాలలో నిర్బంధంలో వున్నారు. యుద్ధంపేరిట పౌరస్వేచ్ఛ కేవలం మృగ్యం చేయబడింది. యుద్ధావసర మనుపేర జారీఅయిన వెయిన్నిహాక్ ఉత్తర్వులమూలాన పౌరజీవనమే అపార్ధమైపోయింది. కాంగ్రెసును నామరూపాలులేకుండా చేయవలెనని విశ్వప్రయత్నం జరుగుతున్నది. కాంగ్రెస్ వ్యతిరేక శక్తులన్నిటినీ కేంద్రీకరించి, వాటిని బలపరచి కాంగ్రెస్ స్వరాజ్యోద్యమాన్ని అవి ఎదుర్కొనేటట్లు చేయడం జరుగుతున్నది. ఇట్టి తరుణంలో కాంగ్రెస్‌వారి బాధ్యత వేయిరెట్లు హెచ్చినది. వారు సంఘీభావంతో మెలగి, మున్ముందు చేయవలసిన గొప్ప త్యాగములకు సిద్ధం కావలెను. ఏక జాతీయసంస్థ కాంగ్రెస్, మహాత్మ గాంధి ఏకనాయకత్వం, ఏక కార్యక్రమం క్రింద కాంగ్రెస్‌వాదులు ద్విగుణీకృతోత్సాహంతో కృషి చేయవలెను.

జాతీయసేవకు ఆంధ్రదేశం ప్రసిద్ధిపొందినది. ఆంధ్రనాయకులు మునుపుచేసిన సేవలు అపర్వమైనవి. భూతకాలంకన్నా, ఆరాష్ట్రపు భవిష్యత్తు ఘనతరమైనదిగా, వైభవోపేతంగా వుండబోతుంది. ఈ క్లిష్టసమయంలో జాతీయ స్వాతంత్ర్య సమరాంగణంలో ఆంధ్రం విద్యుక్తధర్మాన్ని నెరవేరుస్తుందనడంలో నా కెంతమాత్రం సందేహంలేదు.

## గోరుచుట్టుపై రోకటిపోటు

ఉత్తర ఇంగ్లండుపై ఇటీవల బాంబులు పడిన వన్నారు. ఇప్పుడు భూకంపం కలిగిందట. అక్కడి ప్రజలు ధైర్యంగలవారు గనుక ఎన్ని అపాయాలు వచ్చినా తట్టుకోగలరు.

## సత్యవాక్కు

కమ్యూనిస్టులు స్వేచ్ఛను సంపాదించుకొన్నందుకు నేను సంతోషిస్తున్నాను. యుద్ధయత్నానికి తోడ్పడెదమని వారు వాగ్దానంచేసి, దానిని సంపాదించారు. అవిధంగా చేయకున్నప్పటికీ స్వేచ్ఛ ననుభవించుటకు వారు అర్హులేనని నా తలంపు.

కాని వారు భారతావని స్వేచ్ఛను ఆర్జించగలిగిరా అన్నదే సందేహం. అదే నాకాశ్చర్యము కలిగించు విషయము. వారు తమ జన్మభూమి స్వేచ్ఛకేగాక తమ సిద్ధాంతములకు సైతం స్వస్తి చెప్పినారు.

—మహాదేవ దేశాయి.

# మనజాతీయ విప్లవపంథా

(6-వ పేజీ కొరవ)

అంతర్ప్రపంచప్రజలకు శుభముకలుగును.

యీ ప్రపంచపు ద్వివిధమైన పరస్పరంగా ఆధారపడు, తోడ్పడు కొనుటవల్ల పుద్యమాలు నడచునా? నడవగల్గునా?

కమ్యూనిస్టు యింటర్నేషనలు ప్రపంచానికంతకు ఒకేవిధమైన విప్లవోద్యమం, నాయకత్వం మాత్రమే శరణ్యమంటూ కమ్యూనిస్టు పార్టీలద్వారా తదితరుల విప్లవ ప్రయత్నాలు విఫలపరుచుటకు యిక వీలులేదు గనుక కొంత హెచ్చు అవకాశం యికముందు కలుగవచ్చు.

ఐతే వివిధదేశాలలో అంతర్థానమైన ఆ కామింటర్ను కోరడిలోనే కమ్యూనిస్టు పార్టీలు వ్యవహరించుతూ వుండినవా, పతితదేశాల ప్రజలకేగాక పాశ్చాత్య ప్రజలకుగూడ యుద్ధానంతరంకూడ ముప్పుకల్గుచుండును.

ఏనాడు పాశ్చాత్యదేశాల సోషలిస్టులు, పతితదేశాల జాతీయవాదులు, తమ విముక్తి మార్గములు పరస్పరంగా ఆధారపడుచుండినా వేర్వేరని గ్రహించుకుంటారో, పాశ్చాత్యులకు సాంఘిక విప్లవపంథా పతితదేశాలకు జాతీయ విప్లవపంథాయని గ్రహింతురో అనాటినుండి ప్రపంచ సామ్రాజ్య పెట్టుబడిదారీ పీఠాల మారణం ప్రారంభమగును.

యీనాటి యుద్ధంద్వారా ప్రపంచసమస్యలు తేలునా? తేలవని దృఢపడుచున్నది. మూడో ప్రపంచయుద్ధానికప్పుడే విత్తనాలు వెదజల్లబడ్డవని మహాత్ములు యెప్పుడోచెప్పిరి. అందరికి ఆసత్యం యీనాడు సువ్యక్తమగుచున్నది. అసలీ యుద్ధాలు పాశ్చాత్యదేశాల్లో సోషలిజము ఏర్పడినంతమాత్రాన ఆగవు. నూతన అంతర్జాతీయ సమితిగాని, కోర్టుగాని, శాంతిసభలవల్లగాని ఆపబడవు.

పతితదేశాలలో కొన్నిటిగాని, అన్నిటిగాని సోషలిజము యేర్పడినా ఆగుతవనుకొనజాలము.

ఎంతవరకు పాశ్చాత్యసోషలిస్టులు వారి అనుచరులైన మనదేశాల సోషలిస్టులు, ప్రపంచమందలి ప్రధానసమస్య యజమానులు కార్మికుల దోపిడిచేయుచుండుటే. అనే పందొమ్మిదో శతాబ్దపు సోషలిస్టు ఆలోచనపై ఆధారపడుచుందురో అంతవరకు యుద్ధములనాపు ప్రయత్నం ప్రారంభింకాజాలదు.

ఏనాడు యీనాటి ప్రపంచప్రజలను కలవర పెట్టుచుండే ప్రప్రథమ అతితీవ్రతమమైనసమస్య 120 కోట్ల వ్యవసాయిక ప్రజలను 40 కోట్ల పారిశ్రామికప్రజలు వ్యవసాయిక దేశాలను పారిశ్రామికదేశాలు కొల్లగొట్టుచుండుటయని గుర్తించి. ఆ సమస్యను పరిష్కారముచేయుట ప్రపంచ సోషలిజముయొక్క ప్రధానసమస్య దానికితోడయిన సమస్య కూలీలపైజరుగు దోపిడినాపుటయని గ్రహించునో అనాటినుండి యీ మారణహోమాల నాపుటకు తగిన ప్రయత్నము జరుగుచుండును.

యీరహస్యాన్ని ఈ యిరవై శతాబ్దపు పతితదేశాల సమస్యాపరిష్కారముకొరకై పూనుకొన్న భారతీయ జాతీయోద్యమము. దానినాయకులైన మహాత్ముడు కనుగొనిరి: ప్రపంచానికి వెల్లడిచేస్తున్నారు.

ఐతే, వ్యవసాయిక ప్రజలకు యీరోజుకల్గుచున్న యీపారిశ్రామిక విస్తరిత దోపిడీని మొదుల్కొనాలంటే, పారిశ్రామిక కూలీలకు గల్గుచున్న దోపిడీని ఆపుదలచేయువారితో సహకారం చేయాలి. కనుకనే, రైతుకూలీసమ్మేళనం అవసరమగుచున్నది.

పైగా, యీ రెండువిధములైన దోపిడుల నాపాలంటే పాశ్చాత్య పారిశ్రామిక దేశీయుల జాతీయశక్తిని తమ సాంఘిక విప్లవ పంథాకు వ్యవసాయికదేశాలు సోషలిస్టు సత్తాను ధోరణిని తమ జాతీయపంథాకు తోడుచేసుకోక తప్పదుగదా! కనుకనే ఆ రష్యాలో స్టాలిను తన సోషలిస్టు నిర్మాణాన్ని సంరక్షించుటకై ప్రజాసామాన్యమందు జాతీయాభిమానాన్ని ప్రేరేపించవలసి వచ్చెను. యీ భారతదేశంలో మహాత్ముడు, తానూ సోషలిస్టునేనంటూ జవహరులాలు తానూ జాతీయవాదినేనంటూ సోషలిస్టుగావుండే జాతీయ పంథాను ప్రజ్వలింపచేస్తున్నారు. యింగ్లండు, ఫ్రాన్సు దేశాలలోని సోషలిస్టులు తమ జాతీయ సత్తాలను, తత్వమును తోడుచేసుకోవలసి వస్తున్నది.

ఐతే పాశ్చాత్య పారిశ్రామిక ప్రజలకు సోషలిస్టుల ధోరణి ప్రధానమగుచుంటే, పతిత ప్రజలకు జాతీయధోరణి ప్రధానమగుచున్నది.

యీ రహస్యాన్ని గ్రహించుకొనియే, కాంగ్రెసునందలి సోషలిస్టులు 1942-44 యుగమందు జాతీయోద్యమ రక్షణకై హృదయమార పనిచేసిరి. దీన్నిగ్రహించక, ప్రపంచానికంతకు తాము సూచించిన ఏకైకమార్గమే శరణ్యమనుకొని రష్యా మాత్రంయొక్క రాజకీయ పెత్తనానికి దాసులైవున్న కమ్యూనిస్టులు మన జాతీయోద్యమాన్ని కాంగ్రెసును సైంధవమోసంచేసి ధ్వంసపరచాలని ప్రయత్నించిరి.

పతితప్రజలైన మనలాంటివారికెట్టి రాజ్యాంగముకావాలి? యుద్ధంరాకముందే సోషలిస్టులమైనవారమంతా శ్రామికరాజ్యంకావాలంటూవుండినాము. మహాత్ముడో మన జాతీయశక్తులు, స్వాతంత్ర్యనిరతులైన ప్రజాశక్తుల బాగుగా నెరింగినవారుగనుక జాతీయస్వాతంత్ర్య సంపాదనపంథాయందే శ్రామికరాజ్యం సంపాదనాపరత, అనుభవము, చేరియుండక తప్పదని గ్రహించిరి. క్రమంగా దినారము విశ్వవిద్యాలయ ప్రారంభోత్సవోపన్యాసమునుండి పౌరుల ప్రాథమిక హక్కుల పైజూపూరు వ్యవసాయిక ప్రజానీకల ద్వారా రాంఘరు కాంగ్రెసు అభయ ప్రదానము పరకుపస్తూ జవహరు ప్రభృతుల సోషలిస్టు తత్వము, జాతీయపీఠం జాతీయశక్తియందు మిళితముచేసుకుంటూవచ్చిరి. ఒకవిధంగా 1944 అదృష్టపు వత్సరం. దానియందే మహాత్ముడు, కాంగ్రెసు జాతీయశక్తులందరిపేర అందరికొరకు మనలాంటి పతితప్రజలకు అవసరమైన స్వరాజ్యలక్షణాన్ని ప్రకటించినారు.

మనకు కావలసినదేమి? ఏయొక్కవర్గపు నిరంకుశపాలనం (డిక్టేటరుషిప్పు) కాదన్నారు. యింగ్లాండు అమెరికాలో ధనికుల డిక్టేటరుషిప్పు ప్రజాసామికమనేపేర సాగుచున్నది. రష్యాలో కూలీల నియంతృత్వము వెల్గుచున్నది. అలాంటి యేకవర్గపు నియంతృత్వము మనకువద్దు, ధనికవర్గము, భూస్వామికవర్గము, పెట్టుబడీవిధానపు పెత్తనం అసలేవలదు.

మరేమికావాలి?

రైతులకు, కూలీలకు, మిగతా శ్రామికులైనవారు (కష్టించి, జీవనోపాధి పొందుచుండే చదువుకొనియున్న వుద్యోగులు చిన్నవర్తకులు వగైరా) అందరికి వారివారి సంఖ్య, అవసరాలు

—కొరవ 8-వ పేజీలో




# 6

1. ప్రభాకర పిక్చర్సువారి మహారథి

## కర్ణ
[హిందీ]

మహాభారతములోని ప్రఖ్యాతవీరుడు "కర్ణుడు" యొక్క జీవితచరిత్ర. పృథ్వీరాజ్, దుర్గాఖోటే, సాహుమోడక్, కె. యన్. సింగ్, చంద్రకాంత్, లీలా, స్వర్ణలత, మరియు 10,000 మందికిపైగా నటించిన గొప్పచిత్రం.

●

2. ఫేమస్ ఫిలిమ్సు (బొంబాయి) వారి

## ఫూల్ (THE FLOWER)

పృథ్వీరాజ్, దుర్గాఖోటే, వీణా, సితారా, దీక్షిత్, ముజార్ ఖాన్, మరియు అనేక ప్రఖ్యాత తారలు నటించిన చిత్రం.

సంగీతం: గులామ్ హైదర్

●

3. యునైటెడ్ ఫిలిమ్సువారి

## భాయ్ జాన్

ఈ సంవత్సరపు నాట్యయుక్తమైన రసభరిత చిత్రం. నూర్జహాన్, మీనా, అసీస్ ఖాతూన్, కరణ్ దివాన్, అన్సారీ, షా, నవాజ్, అనేకమంది నటించినచిత్రం.

●

4. హింద్ పిక్చర్సువారి

మీ అభిమాన ప్రఖ్యాత తారలు నటించిన చిత్రం

## లైలా మజ్నూ

దర్శకత్వం: నజీర్

●

5. శోభనా సమర్థ్, అనన్యామూర్తి వగైరాలు నటించిన

## తారామతి

●

6. నూర్జహాన్, దుర్గాఖోటే, నాజర్ వగైరాలు నటించిన [పల్లెటూరిపిల్ల]

## విలేజిగరల్

దక్షిణ భారతదేశానికి డిస్ట్రిబ్యూటింగ్ హక్కుదారులు:

FamousFilms Circuit, :: NELLORE.


## కావలి డి॥ ము॥ కోర్టులో

సాల్కు 390/1942.
E. P. 186/1944.

వాదులు: 1. నాగమూరు జగన్నాయకులుశెట్టి వగయిరా

ప్రతివాద్లు.: 2. పువ్వాడ గోవిందమ్మ సాకిన్ అల్లూరు తా॥ కోవూరు

యీక్రింది పట్టీ దాఖలా 1. ప్రతివాది తాలూకు 2. ప్రతివాది స్వాధీనంలోని స్థిరాస్తిని 11.1.1945 తేదిన కావలి కోర్టు యెదుట యేలం వేయబడును. నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్టు అల్లూరు సబ్ రిజిస్ట్రులో చేరిన కోవూరు తాలూకా దండిగుంటగ్రామంలో నె 224 రు పట్టా దాఖలా కోరు మాగాణి సర్వే 191 బి. 3 బి. యె 1-29 ట్లు శిస్తు రు 5-5-0 లు గల భూమి సర్కారు పాట రు 400 లు.

(2) కిటా పట్టా దాఖలా సర్వే 177 రు యె 2-5 ట్లు శిస్తు రు 12-13-0 లు గల భూమి సర్కారు పాట రు 700-0-0 లు.

యం. వెంకటనారాయణయ్య
వాది ప్లీడరు.

## పశువుల కంచ మాగాణిభూమి కౌలుకు

నెల్లూరు డిస్ట్రిక్టు మునసబ్ కోర్టువారివల్ల నాల్లూరుపేట డివిజన్ ఇలాకా కారికాడు గ్రామం తాలూకు 1 అయిటము యె 150-48 ట్లు పశువుల కంచె 2 అయిటము యె 49-43 ట్లు మాగాణి 12-6-44 తేదీన జరుపబడిన బహిరంగ వేలములో నేను కొనుగోలు చేసియున్నాను. సదరు రెండు అయిటములు రెండు సంవత్సరములకు మించకుండా కౌల్లకు యివ్వబడును. కావలసినవారు స్వయముగా గాని, లేదా పోస్టర్ ద్వారాగాని వివరములు కనుగొనవచ్చును.

షరా:— రెండు సంవత్సరములకుమించి కౌలుకు తీసుకొనదలచినవారు నిర్ణయము చేసుకొన్న సంవత్సరము మొత్తములో 1/4 భాగము ముందుగా చెల్లించవలయును.

పి. యం. వెంకటేశ్వర్లు
ముప్పవరం - పెరిదేపి పోష్టు.
(వయా) ఒంగోలు.

## కావలి డి. ము. కోర్టులో

స్మాలు నెం. 61/43.

వాద్లు: పెట్లుగాని సుబ్బయ్య వగయిరా
ప్రతివాది: మల్లెల పిచ్చయ్య.

యీపేరుగల వాదుల కంపెనీవారు ప్రతివాది వద్ద లావాదేవి అంతకము తాలూకు దావాచేసి యున్నారు. ప్రతివాదికి నోటీసునిమిత్తము తే 22.1.45 దికి వాయిదా వేసియున్నారు. గనుక ఆదినం 10 గంటలకు ప్రతివాదికిగల ఆక్షేపణలను తెల్పుకొనని యెడల నీ పరోక్షమందు తీర్మానించబడును.

M. రామస్వామిఅయ్యరు B. A.
వాద్లు ప్లీడరు.


*2nd Sensational*
**House Full Week**

# Tahsildar
*(Telugu)*

Y. V. Rao, Narayana Rao
Bhanumathi

AT YOUR FAVOURITE THEATRE
Vinayak
***Book Your Seats Early***

Next Attraction:
**'Dasi-Aparanji'**
*(Tamil)*


## గాంధి సోషలిస్టా ?

(3 వ పేజి తరువాయి)

అవసరమైతే అంతవరకువస్తే ప్రభుత్వపు కాననాన్ని గూడా అందుకోనవైం తిరస్కరించవలెనంటాడు. ఇక్కడ గాంధీజీకి అరాజకవాదులకు (పరిపూర్ణస్వేచ్ఛావాదులకు) చాల సామీప్యం కుదిరింది.

ప్రజాస్వామ్యం, సమానత్వం అనే సిద్ధాంతద్వయంపై ఆధారపడిన సాంఘిక వ్యవస్థ నిర్మాణంలో సోషలిస్టులతో ఏకీభవించే శాంతివాది గాంధి అందు అంతర్జాతీయత అనే అంశాన్నికూడా అంగీకరింతరు మానడు.

అందుచేత గాంధీజీ పాశ్చాత్యులగు సోషలిస్టులుగల లేదా ఎన్నదగినవారి ఏదీకవిపెట్టడం చాలా కష్టం. తనంతటతానే స్వతంత్రంగా ఆలోచించుకుంటూ గాంధీజీ సోషలిజంలోకివచ్చారు. సోషలిస్టు వాఙ్మయప్రభావం ఆయనపై ఇసుమంతకూడా లేదనే అనవచ్చునను ఇక్కడ అప్రస్తుతం కాదనుకుంటా. ఆగాఖాన్ భవనంలో మార్క్సు విరచిత 'కాపిటల్' గ్రంథాన్ని చదవడమే ఆయన ఇటీవలి ఏకైక వాఙ్మయపరిచయం. ఓపికతో, గొప్ప సహనంతో గ్రంథాన్ని చదివి ఆయన అన్నారట: "నాకేగనక చదువుకై గ్రంథకర్త కుండినంత తీరిక లభ్యమైవుంటే, ఈ పుస్తకాన్ని ఇంకా బాగా వ్రాసేవాడిని" అందుచేత, సోషలిస్టు ఆశయమే గాంధీజీ ఆశయం అనకంటె సోషలిస్టు సమాజమే గాంధి ఆశయం అనడం నాద్యంగావుంటుంది.

ఇక ఈ లక్ష్యాన్ని సాధించేటందుకు అవలంబించే పద్ధతుల విషయంలో పరిస్థితి ఎంతమాత్రం స్పష్టంగా లేదు, మొదటిమాట. సోషలిస్టులలో సోషలిస్టులకే పద్ధతుల సందర్భంలో ఏకీభావం కుదరలేదు. రాజకీయంగా ప్రజాస్వామికం ఎక్కడైతే వున్నదో అక్కడ క్రమంగా కాపిటలిజంలోనుంచి సోషలిజంలోకి పోయే సిద్ధాంతాన్నంగీకరిస్తూ కార్మిక సంఘాలద్వారా, పార్లమెంటరీ పార్టీలద్వారా సోషలిస్టులు కృషిచేస్తూవచ్చారు. అధికారం తమ హస్తగతమైన తర్వాతకూడా ప్రభుత్వం దుక్కించేసుకున్న ఆస్తికి యజమానులకు నష్టపరిహారం ఇస్తూ, అడుగువెనుక అడుగు వేసుకుంటూ వీరు నడిచారు. క్రమంగా వ్యక్తిగత, ఆస్తికి సంబంధించిన అసమానత్వాలు నశించి సమానత్వం స్థిరపడగల సమాజం ఒకటి ఏర్పడుతుంతని ఆశించారు.

లెనిన్ నాయకత్వాన కమ్యూనిస్టులు ఇందుకు భిన్నమైన మరొకపద్ధతిని అవలంబించారు. సోవియటు రష్యా విదేశాంగ కార్యాలయానికి వివిధ కమ్యూనిస్టుపార్టీలు అనుబంధా లైనప్పటినుంచీ, ట్రాట్‌స్కీ నాయకత్వాన నడిచిన నాల్గవ ఇంటర్నేషనల్ ఈ పంథానే అనుసరిస్తున్నది. దీని ఉద్దేశ్యం ప్రకారం హింసాయుతమైన విప్లవంవచ్చిందాకా వర్గపోరాటాన్ని తీసుకపోవలెను. అప్పుడు పార్టీ అధికారంలోకి వస్తుంది, నియంతృత్వాన్ని స్థాపన చేస్తుంది, ఆస్తిగల తరగతులన్నీ పోతవి. అన్ని ఇతర రాజకీయపక్షములు నిర్మూలమైపోతవి. అధికారం, ఆస్తి సర్వం ప్రభుత్వానికి చెందిపోతుంది. ఈవిధంగా వర్గరహితసంఘం ఏర్పడినతర్వాత నియంతృత్వంలో పనితీరింది [గనక అది లోపించిపోయింది. ప్రజలకు పునః స్వేచ్ఛ పరిపూర్ణంగా వుంటుంది. ప్రభుత్వం క్రమంగా 'కరిగిపోయి' 'స్వతంత్రులు, సమానులు'గల సమాజం ఏర్పడుతుంది.

ఈ రెండు పద్ధతులలోను సమానమైన అంశము లున్నవి: వర్గ సంఘర్షణను హెచ్చు చేయడం, ఉత్పత్తి, రవాణా, మారకపు సాధనాలలో వ్యక్తిగత ఆస్తిని తీసివేయడం, వాటిని జాతీయంచేసి ప్రభుత్వ హస్తగతం చేసివేయడం. పై రెండువాదాలతో గాంధిజీ అనేకచోట్ల ఏకీభవించక పోవచ్చును. దీనికి కారణం బహుశా ఆయన అహింసా సిద్ధాంతమే. అరుగరుగునా సోషలిస్టు సమాజ స్థాపనకుముందు దాని తర్వాత ఆయన అహింసకే కట్టుబడివున్నందువల్ల ఈచిక్కు కలిగిందని తోస్తుంది.

(సశేషం)

